# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 16-07-2025** **సమయం : 6.45 గంటలు**

# ముఖ్యాంశాలు

**1.** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు ఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశమవుతారు.

**2.** తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకు మెరుగైన పారిశ్రామిక విధానాలను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తెలిపారు.

**3.** కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖ మంత్రి పి నారాయణ పేర్కొన్నారు.

**3.** అన్ని రంగాల్లో నల్గొండ జిల్లా అభివృద్ధి చెందేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు.

**4.** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారులు సంసిద్ధం కావాలని రాష్ట్రాల ఎన్నికల కమిషనర్స్ చైర్మన్ మధుకర్ గుప్తా వెల్లడించారు.

===========================

ఢిల్లీలో పర్యటిస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిన్న కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా తో సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా పోలవరం- బనకచర్ల ప్రాజెక్టు గురించి ముఖ్యమంత్రి కేంద్ర హెూంమంత్రికి వివరించారు. నదీ పరీవాహక ప్రాంతంలో చివరగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు మిగులు జలాలను పూర్తిగా వినియోగించుకొనే హక్కు ఉంటుందని తెలిపారు. అనంతరం నీతిఆయోగ్ సభ్యులు వీకే సారస్వత్‌ను కలిసి రాష్ట్రంలో అంతరిక్ష, రక్షణ రంగ పరిశ్రమల ఏర్పాటు గురించి చర్చించారు. అలాగే ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ వికాస్‌కుమార్‌తోనూ సమావేశమై విశాఖపట్నం, విజయవాడల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న మెట్రోరైల్ ప్రాజెక్టులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. కాగా అంతకముందు మాజీ ప్రధానమంత్రి దివంగత పివి నరసింహారావు సంస్మరణ సభలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

వాయిస్ .. 27 సెకన్లు

ఇదిలా ఉండగా.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ మధ్యాహ్నం కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జలవివాదాలపై జరిగే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో పాల్గొంటారు. ఆ తర్వాత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమవుతారు. అలాగే కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయతో సమావేశం కానున్నారు. ఈ

రాత్రి భారత పరిశ్రమల సమాఖ్య –సీఐఐ నిర్వహించే సదస్సుకు హాజరవుతారని అధికారులు తెలిపారు.

--------------------------

తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకు మెరుగైన పారిశ్రామిక విధానాలను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాదులోని శామీర్ పేట జినోమ్ వ్యాలీలో బయో ఫార్మా పరిశ్రమ నూతన కేంద్రం ఏర్పాటుకు ముఖ్యమంత్రి నిన్న శంకుస్థాపన చేశారు. అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణా పెట్టుబడులకు అనువైన రాష్ట్రమని చెప్పారు. రాష్ట్రానికి 18 నెలల్లో 3 లక్షల 28 వేల కోట్ల రూపాయల మేర పెట్టుబడులను తీసుకువచ్చామని తెలియజేస్తూ,

వాయిస్ ..23 సెకన్లు

--------------------------

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా సామాజిక తనిఖీలకు సంబంధించి దక్షిణాది రాష్ట్రాల జాతీయ సదస్సు ఈరోజు విజయవాడలో ప్రారంభంకానుంది. ఈ సమావేశంలో ఉపాధి హామీ పథకంలో సామాజిక తనిఖీని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించడానికి అవసరమైన చర్యలపై చర్చిస్తారు. ఈరోజు, రేపు రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఒడిశా, తెలంగాణలకు చెందిన నిపుణులు, సోషల్ ఆడిట్ విభాగాల అధికారులు హాజరవుతారని అధికారులు తెలిపారు.

--------------------------

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు ఆరోగ్యం, భద్రత అంశాలకు ప్రాధాన్యమిస్తున్నామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలా వీరాంజనేయ స్వామి తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో గురుకులాలు, వసతి గృహాలకు సంబంధించిన పలు అంశాలపై అధికారులతో మంత్రి నిన్న సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చదువులో వెనుక బడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గురుకులాలు, వసతిగృహాల్లో మిగిలిన ప్రవేశాలను భర్తీ చేయాలని, పదవ తరగతి విద్యార్థులకు ముందుగానే స్టడీ మెటీరియల్ పంపిణీ చేయాలని ఆదేశించారు.

--------------------------

తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాలో నగదు జమ చేశామని ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖ మంత్రి పి నారాయణ తెలిపారు. కాకినాడ జిల్లా పెద్దాపురంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి నిన్న పాల్గొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఉచిత సిలిండర్లు ఇప్పటికే అమలు చేశామని మహిళల ఉచిత బస్సు ప్రయాణం అన్నదాత సుఖీభవ పథకాలను ప్రారంభించనున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలియజేస్తూ,

వాయిస్ ..23 సెకన్లు

--------------------------

అన్ని రంగాల్లో నల్గొండ జిల్లా అభివృద్ధి చెందేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలంగాణ రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధిపై ఉన్నతాధికారులతో ఆయన నిన్న సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,

నల్గొండ జిల్లా వ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేశామని చెప్పారు. మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయానికి ప్రత్యేకంగా 6 కోట్ల 22 లక్షల రూపాయలను మంజూరు చేశామని,. ఇందులో ఫార్మసీ, న్యాయ విద్య కోర్సులను ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు.

---------------------------

ఏలూరు జిల్లాలో మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని జిల్లా ఇన్ ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఏలూరు కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అభివృద్ధిపై అధికారులతో మంత్రి నిన్న సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని పోలవరం, కొల్లేరును పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు అవకాశముందని చెప్పారు. జిల్లాలో కోకో, పామ్ ఆయిల్ సాగును ప్రోత్సహిస్తామని మంత్రి తెలియజేస్తూ,

వాయిస్..31 సెకన్లు

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారులు సంసిద్ధం కావాలని రాష్ట్రాల ఎన్నికల కమిషనర్స్ చైర్మన్ మధుకర్స్ గుప్తా తెలిపారు. బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పరిషత్, గ్రామ పంచాయతీ, పురపాలక సంఘాల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నితో కలిసి నిన్న సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యబద్ధంగా పంచాయితీ రాజ్ చట్ట ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుపుచ్చుకుని పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని మధుకర్ గుప్తా సూచించారు.

---------------------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే “మన్ కీ బాత్” మనసులోని మాట కార్యక్రమం 124వ సంచిక ఈనెల 27వ తేదీ ఆదివారం ప్రసారమవుతుంది.“మన్ కీ బాత్” కార్యక్రమానికి ప్రజలు తమ సూచనలు అందించాలని ప్రధానమంత్రి కోరారు.

---------------------------

దిగువ ట్రోపో ఆవరణలో నైరుతి పశ్చిమ గాలులు వీస్తున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో ఈరోజు తేలిక పాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం అధికారి ఎల్. నారాయణ ఆకాశవాణి ప్రాంతీయ వార్తా విభాగానికి వివరిస్తూ..

వాయిస్..20 సెకన్లు

మరోవైపు తెలంగాణలోనూ రానున్న మూడురోజులపాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

=====================